AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.08/2024/SP/TS** **Date: 18-06-2024**

# శ్రీ సాయి జనని

## (గిరిజన గ్రామ సేవలు)

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,
ప్రేమపూర్వక సాయిరాం.

ప్రేమమూర్తి భగవాన్ తమ 60 వ జన్మదినోత్సవం నిర్వహించదలచిన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, "నా 60 వ పుట్టినరోజు పండుగ జరిపే ముందు ఆరువేల కుగ్రామములైనా మీరు దత్తత తీసుకొని, వాటిని ఆదర్శ గ్రామములుగా తయారు చేయండి........ మీరు చేసే కార్యక్రమాలలో ఉత్సాహాన్ని పెంచుకొని, లోకసేవ నిమిత్తమై మీరు కంకణం కట్టుకోవాలి...... మీరు సేవా కార్యక్రమాలను, ముఖ్యంగా, పట్టణములలో కాకుండా పల్లెలలో చేయండి." – దివ్య ప్రసంగం నవంబర్ 1986

స్వామివారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, శ్రీవారి శతజయంతి వేడుకలలో భాగంగా, "శ్రీ సాయి జనని" అన్న పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన అభివృద్ధి సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు సంకల్పించి ఏప్రిల్ 2024 ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా, శ్రీ సాయిజనని సేవల బ్రోచర్ మన ప్రియతమ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్.జె.రత్నాకర్ గారు మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గార్ల చేతుల మీదుగా సత్తుపల్లిలో విడుదల చేయబడిన విషయం తెలిసినదే.

ఈ సేవలను ప్రథమంగా రాష్ట్రములోని 5 గిరిజన గ్రామసమూహాలలో (clusters), ప్రతి సమూహంలో (cluster) 12 నుండి 15 గిరిజన గ్రామాలతో ఆదిలాబాద్, మహబూబాబాద్, వరంగల్ రూరల్, నాగర్ కర్నూల్ మరియు వికారాబాద్ జిల్లాలలో 2024 జూన్ నుండి 2027 మే వరకు నిర్వహించబడతాయి.

భగవానుని ప్రేమ, సేవ సందేశమును గిరిజన గ్రామాల్లో వ్యాప్తిగావించడం, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించడం, దైవవిశ్వాసాన్ని గ్రామస్థులలో దృఢపరచి తద్వారా దివ్యత్వ లక్షణాలైన సమభావం, ప్రేమ, నిస్వార్థ సేవా భావములతో జన్మ సార్థకం చేసుకొనే మార్గాన్ని సుగమం చేయడం ఈ సేవల ముఖ్య ఉద్దేశ్యం.

రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న శ్రీ సాయిజనని గిరిజన గ్రామసేవలలో పాల్గొనుటకు రాష్ట్రంలోగల సేవాదళ్ సభ్యులకు హృదయ పూర్వక స్వాగతం. 3 సంవత్సరములు కొనసాగే ఈ సేవలలో, కనీసం 6 నెలలు క్రమానుగతంగా సేవలు అందించుటకు సమయమును కేటాయించుటకు సిద్ధంగా ఉన్న సేవాదళ్ సభ్యులు తమ పేర్లను, మొబైల్ నంబర్ ను, సమితి తదితర వివరములను రాష్ట్ర సేవాదళ్ సమన్వయ కర్తలకు పంపించగలరు

## Cluster - 1 ( మొదటి గిరిజన గ్రామాల సమూహము) మహబూబాబాద్ జిల్లా

కట్టుగూడెం (పెనుగొండ మండలం, మహబూబాబాద్ జిల్లా) కేంద్రముగా:

1) కట్టుగూడెం
2) జిల్లెలగూడెం
3) రోళ్ళగడ్డ
4) జగన్నాయకుల గూడెం
5) లక్ష్మీపురం
6) వాచ్యనాయక్ తాండ
7) నర్సింహ గూడెం

పై గ్రామాలు 6 కిలోమీటర్ల పరిధిలో ఉంటాయి, అన్ని గ్రామాలయొక్క మొత్తం జనాబా 3000, మొత్తం గృహాల సంఖ్య 500

## Cluster - 2 ( రెండవ గిరిజన గ్రామాల సమూహము) వరంగల్ రూరల్ జిల్లా

తీగరాజుపల్లి (సత్యసాయి టెంపుల్, వరంగల్ రూరల్ జిల్లా) కేంద్రముగా:

1) సత్యసాయి తాండ
2) సోమ్లా తాండ

3) జగదంబ తాండ

4) మూడెత్తుల తాండ

5) ఎర్రగుట్ట తాండ

6) హతియార్ తాండ

7) లచ్యా తాండ

8) కొంకపాక తాండ

9) బగ్న తాండ

10) కొబ్లా తాండ

11) జాట తాండ

12) సుక్యా తాండ

13) ఎనిగల్లు తాండ

పై గ్రామాలు 5 కిలోమీటర్ల పరిధిలో ఉంటాయి, అన్ని గ్రామాలయొక్క మొత్తం జనాబా 5000

## Cluster - 3 ( మూడవ గిరిజన గ్రామాల సమూహము) అదిలాబాద్ జిల్లా

వాన్వాట్ (అదిలాబాద్ జిల్లా) కేంద్రముగా:

1) లోకారి

2) చిన్న లోకారి

3) మాంగ్లి

4) మామిడిగూడ

5) లింగుగూడ

6) ధార్లొట్టి

7) సల్పల్ గూడ

8) జంబుల్ ధరి

9) చిన్న సల్పల్ గూడ

10) వాన్వాట్

పై గ్రామాలు 5 కిలోమీటర్ల పరిధిలో ఉంటాయి, అన్ని గ్రామాలయొక్క మొత్తం జనాబా 3000

## Cluster - 4 ( నాలుగవ గిరిజన గ్రామాల సమూహము) నాగర్ కర్నూల్ జిల్లా

**వంకేశ్వరం (చెన్నారం — నాగర్ కర్నూల్ జిల్లా) కేంద్రముగా:**

1) జ్యోతినాయక్ తాండ
2) చెన్నంపల్లి తాండ
3) చిట్లంగుంట తాండ
4) బి.కె. లక్ష్మీపురం
5) వంకేశ్వరం

**పై గ్రామాలు 5 కిలోమీటర్ల పరిధిలో ఉంటాయి, అన్ని గ్రామాలయొక్క మొత్తం జనాబా 5000**

## Cluster - 5 ( ఐదవ గిరిజన గ్రామాల సమూహము) వికారాబాద్ జిల్లా

**రంగాపూర్ — వికారాబాద్ జిల్లా కేంద్రముగా:**

1) రూప్సింగ్ తాండ
2) మల్క్యాయపేట్ తాండ
3) సాలిబాట తాండ
4) జెడిగడ్డ తాండ
5) బొజ్జనాయక్ తాండ
6) సువాలి తాండ
7) హెర్యా తాండ
8) షల్కజాల తాండ
9) గేట్ తాండ
10) మైసమ్మగడ్డ తాండ
11) బోజనగడ్డ తాండ
12) బుర్రి తాండ
13) పులియానాయక్ తాండ
14) టీప్లానాయక్ తాండ
15) గుడెలకుంచ తాండ

**పై గ్రామాలు 5 కిలోమీటర్ల పరిధిలో ఉంటాయి, అన్ని గ్రామాలయొక్క మొత్తం జనాబా 5000**

## శ్రీ సాయి జనని Weekly schedule

**4 ఆదివారములు / 1 నెలకు మొత్తం 16 పురుషులు + 14 స్త్రీలు = 30 మంది సేవాదళ్ అవసరం.**

**భజన మరియు బాల వికాస్ ప్రతి ఆదివారం నోడల్ సెంటర్ లో మరియు చుట్టు ప్రక్కల గ్రామాలలో 2 సాయి యూత్ మరియు సీనియర్ సేవాదళ్ ద్వారా నిర్వహిస్తారు.**

## 1వ ఆదివారం

### వైద్య శిబిరం

**2 పురుష డాక్టర్లు (జనరల్ ఫిజిషియన్), 1 మహిళా డాక్టర్, 2 ల్యాబ్ టెక్నీషియన్లు, ౨ ఫార్మశిస్ట్, వీరితో బాటు 6 పురుష సేవాదళ్ + 6 మహిళా సేవాదళ్**

## 2వ ఆదివారం

### మహిళా & శిశు సంరక్షణ

**ఆశా కార్యకర్త మరియు అంగన్వాడీ టీచర్తో పాటు 4 మహిళా సేవాదళ్ + 2 పురుష సేవాదళ్.**

**SAIPROTEIN పంపిణీ. లేడీ డాక్టర్ / హోమ్ సైన్స్ ప్రొఫెషనల్ ఉండాలి.**

## 3వ ఆదివారం

### అవగాహన & నివారణ

**డయాబెటిస్, హైపర్టెన్షన్, థైరాయిడ్, క్యాన్సర్, డైట్ & న్యూట్రిషన్, శానిటేషన్ & హైజీన్.**

**2 మహిళా సేవాదళ్ + 4 పురుష సేవాదళ్. దంత వైద్య శిబిరం 2వ శనివారం & 3వ ఆదివారం**

## 4వ ఆదివారం

### సాయి మార్గంలో జీవన విధానం — యువత ( SAI WAY OF LIFE – YOUTH )

**4 పురుష + 2 మహిళా సేవాదళ్, యోగా శిక్షకులు లేదా సాఫ్ట్ స్కిల్ శిక్షకులు, వీరితో పాటు నైపుణ్యాభివృద్ధి సేవలు, వ్యవసాయ సంబంధిత సలహాలు, సేవలు అందించ బడతాయి. స్టడీ సర్కిల్ మరియు అవసరములకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ.**

## 2వ శనివారం లేదా 5వ ఆదివారం

**శ్రీ సాయి జననిపై క్లస్టర్ స్థాయిలో ప్రతి నాలుగు నెలలకు ఒకరోజు శిక్షణ: ఉదయం. 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు**

కృతజ్ఞతా పూర్వకంగా శ్రీవారి దివ్యపాదపద్మముల చెంత సమర్పించు ఈ సేవా సమాహారములో పాల్గొని, తరించగలరని ప్రార్థన.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావు